జగిత్యాల కలెక్టరేట్: జెండాకు వందం చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కథలాపూర్: సహకార సంఘం కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న లోక బాపురెడ్డి

జెండా వందనం చేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

ధర్మపురి: మండల కేంద్రంలో విద్యార్థుల విన్యాసాలు

ఘనంగా గణతంత్ర వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా సంబురాలు
- వాడవాడనా మువ్వన్నెల జెండా రెపరెపలు
- పాఠశాలల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

76వ గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో సంబురంగా వేడుకలను నిర్వహించడంతో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి.. మహనీయుల సేవలను కొనియాడారు. అలాగే పలు పాఠశాలల్లో వేడుకలు అలరించాయి. వివిధ క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకున్నది. మహనీయుల వేషధారణలో చిన్నారులు అలరించారు.

- నమస్తే నెట్‌వర్క్, జనవరి 26

మెట్‌పల్లి: ప్రభుత్వ దవాఖానలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

జగిత్యాల కలెక్టరేట్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జగిత్యాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూటూరి నవీన్, సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రార్ సుజాత

మల్లాపూర్: మొగిలిపేట మహనీయుకుల వేషధారణలో చిన్నారులు

కోరుట్ల: జెండాతో విద్యార్థుల ర్యాలీ

జగిత్యాల రూరల్: వేడుకల్లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్

ఆర్థిక సాయం అందజేత

కథలాపూర్, జనవరి 26: రాజారాం తండా గ్రామానికి చెందిన లకావత్ నిత్యశ్రీ అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో బాలిక వైద్యానికి చింతకుంటకు చెందిన ఎన్ఆర్ఐ భైర దేవ్‌యాదవ్ రూ.30వేలు అందించారు.

మారుతీనగర్, జనవరి 26: పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో ఏడో వార్డుకు చెందిన పిన్నంశెట్టి గంగాధర్ అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆదివారం మెట్‌పల్లి పాతబస్టాండ్ శాస్త్రీ యువజన సంఘ సభ్యులు రూ.11వేలు అందించారు. ఇక్కడ శాస్త్రీ యువజన సంఘ సభ్యులు, పద్మశాలీ సంఘం సభ్యులు ఉన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంస

కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, అదనపు కలెక్టర్ శ్రీలత, అధికారులు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 26: జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 76వ గణ తంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించారు. వేడుకలకు కలెక్టర్ సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసులు కలెక్టర్‌కు గౌరవ వంద నం సమర్పించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్ ఉత్తమ సేవా పురస్కారాలు అందజేసి, అభినందనలు తెలిపారు.

పట్టణాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్, జనవరి 26: రాయికల్ పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. రాయికల్ మున్సిపల్ నూతన భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం పట్టణంలో రూ.9లక్షలతో ఓపెన్‌జిమ్, రూ.32లక్షలతో లైబ్రరీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘంలో మున్సిపల్ కౌన్సిలర్లను సత్కరించారు. తర్వాత పట్టణానికి చెందిన 11మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఇక్కడ అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, సింగిల్ విండో వైర్మన్ మల్లారెడ్డి, కమిషనర్ జగదీశ్‌గౌడ్, తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, జిల్లా లైబ్రరీ కార్యదర్శి సరిత, ఏఈలు ధనుంజయ్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక చేయూత

వెల్గటూర్, జనవరి 26: తాళ్లకొత్తపేటకు చెందిన కోళ చరణ్ కుటుంబానికి ఎన్నారై వ్యాళ్ల హరీశ్‌రెడ్డి రూ.7వేల ఆర్థిక సాయం అందించారు. ఇక్కడ యువకులు దుర్గం కృష్ణ, ఎండీ రియాజ్, దేవి నళినికాంత్, గాదం భాష్కర్, కూరపాటి శ్రీనివాస్, రంగు భూమయ్య, బుచ్చిరెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం

మారుతీనగర్, జనవరి 26: మెట్‌పల్లి పట్టణంలోని 23వ వార్డులోని దుబ్బవాడలో ఆల్‌హు ద వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్ ప్రారంభించారు. ఇక్కడ ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, రక్తదాతలు, తదితరులు ఉన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

కథలాపూర్, జనవరి 26: గంభీర్‌పూర్ జడ్పీ హైస్కూల్‌లో 40మంది విద్యార్థులకు పీఏసీఎస్ చైర్మన్ దాసరి గంగాధర్ ఆదివారం క్రీడా దస్తులను అందించారు. ఇక్కడ పాఠశాల హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, పీడీ రాజు, తదితరులు ఉన్నారు.

పోలీసుల తనిఖీలు

కోరుట్ల, జనవరి 26: కోరుట్లలో శనివారం రాత్రి పోలీసులు జాతీయ రహదారిపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. సీఐ సురేశ్‌బాబు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. వాహన ధ్రువీకరణ పత్రాలు, నంబర్ ప్లేట్ లేని వాహనాలతో పాటు రహదారిని అనుకొని నిలిపి ఉంచిన 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

భాగస్వాములు కావాలి

మారుతీనగర్, జనవరి 26: పట్టణంలోని శివ భక్తమార్కండేయ ఆలయ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం పేర్కొన్నారు. ఆదివారం మార్కండే ఆలయ నిర్మాణ ఆవరణలో 24 వార్డు వాడకట్టు సంఘ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులతో పాటు ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణ రిజిస్ట్రేషన్ పత్రాలు, దాతలు, విరాళాల సేకరణ, నిర్మాణ వ్యయాలు చర్చించారు. తర్వాత పలు అంశాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు.

సంఘాలు-కార్యవర్గాలు

మేడిపల్లి, జనవరి 26: భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఆదివారం గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, అధ్యక్షునిగా చెట్‌పల్లి రాజేష్, ఉపాధ్యక్షునిగా గులామ్ మహమ్మద్, జనరల్ సెక్రటరీ కడతల వెంకటేశ్, ట్రేజరి ఎం వినోద్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా బింగి నవీన్, వేముల రాజేష్, అడ్వైజరీ మెంబర్‌లుగా జక్కుల గంగారెడ్డి, కొమిరెడ్డి జలంధర్‌రెడ్డి, మైదం రామరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

మెట్‌పల్లి/మారుతీనగర్, జనవరి 26: మెట్‌పల్లి పట్టణంలోని ఓంకారేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గురుదత్త బ్రాహ్మణ యువజన సంక్షేమ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం ఎన్నికల అధికారి బ్రహ్మశ్రీ సంఘనపట్ల రవీందర్ శర్మ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడిగా బ్రహ్మశ్రీ దోమకొండ సత్య కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా బ్రహ్మశ్రీ నారంభట్ల గిరిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మశ్రీ మేడిపల్లి మోహన కృ ష్ణ ర్మ, కోశాధికారిగా బ్రహ్మశ్రీ మునుగోటి రవికుమార్ శర్మ ఎన్నికైనట్లు సంఘం సభ్యులు పేర్కొన్నారు. నూతన కార్యవర్గానికి గౌరవ అధ్యక్షులు నారంబట్ల హరిప్రసాద్ శర్మ, సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

తెలంగాణ భవన్ వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, నాయకులు

ఘనంగా జెండా పండుగ

జగిత్యాల, జనవరి 26: జిల్లా కేంద్రలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 76 వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయులు పోరాడి స్వాతంత్రం తెచ్చారని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు చేసుకొని ఎన్నో చట్టాలు తెచ్చుకున్నామన్నారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ద్వారా పేద, బడుగు, బలహీన, అల్పసంఖ్యక వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

కోరుట్ల, జనవరి 26: పట్టణంలోని ఎస్కానిగుట్ట కాలనీలో నిర్మించిన బస్తీ దవాఖానాను ఆదివారం ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్‌దాన్‌తో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈసందర్భంగా కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో గల షాదీఖాన అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.38 లక్షలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. అభివృద్ధి నిధులతో షాదీఖాన మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.


జగిత్యాల నూతన బ్యాండ్ అసోసియేషన్ కార్యవర్గం

బ్యాండ్ అసోసియేషన్ ఏర్పాటు

జగిత్యాలరూరల్, జనవరి26: జగిత్యా ల బ్యాండ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా ఎడ్మలపెల్లి లక్ష్మణ్, కార్యదదర్శిగా గడ్డం శేఖర్, కోశాధికారిగా మహ్మద్ రహీమ్ ఎన్నికయ్యారు. ఇక్కడ గంగారెడ్డి, శంకర్, మహ్మద్ మజీద్, మహ్మద్ రశీద్, లాల్ మ్మద్, సలీమ్, రాజు ఉన్నారు.

గ్రామ సభల్లో గందరగోళం

- జాబితా నుంచి పేర్ల తొలగింపుపై లబ్ధిదారుల ఆగ్రహం
- అర్హత ఉన్నా.. ఎంపిక చేయలేదని ఆవేదన
- అధికారులు, కాంగ్రెస్ నాయకుల నిలదీత

మెట్‌పల్లి రూరల్: విట్టంపేటలో అధికారులు, కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్న గ్రామస్తులు

మెట్‌పల్లి రూరల్, జనవరి 26: ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజున నాలుగు పథకాలను ప్రారంభించేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలో గందరగోళం నెలకొన్నది. పథకాలు పొందేందుకు తమకు అన్ని అర్హతలున్నా ఎంపిక చేయకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం నిర్వహించిన గ్రామసభల్లో అధికారులు చదివిని జాబితాలో తమ పేర్లున్నాయని, ఇప్పుడు ఎందుకు లేవంటూ అధికారులు, కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. రాత్రికి రాత్రే అధికారులు సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడంపై నిరసన వ్యక్తం చేశారు. నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభానికి విట్టంపేటను పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి ఆదివారం గ్రామసభ నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుతో కలిసి మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి నాలుగు పథకాల లబ్ధిదారుల పేర్లు చదువుతూ మంజూరు పత్రాలు అందజేశారు. దీంతో పలువురు గ్రామస్థులు తమకు అన్ని అర్హతలున్నా ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కాగా, పథకాలు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

ప్రజాపాలన కొందరికేనా?

ఇబ్రహీంపట్నం, జనవరి 26: ప్రజాపాలన కొందరికేనా.. అంటూ అధికారులు, కాంగ్రెస్ నాయకులను ఎర్రాపూర్ గ్రామ మహిళలు, యువకులు నిలదీశారు. ఆదివారం ఎర్రాపూర్‌లో ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా ఇస్తామని చెప్పి.. ఇప్పుడేమో కొందరికే ఇస్తామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాపాలన గ్రామసభలో తమ గోడును వినకుండా అధికారులు వెళ్లిపోవడం ఏంటని మండిపడ్డారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ, మండల ప్రత్యేకాధికారి రఘువరన్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

కూలీకి పోతేనే భరోసా ఇస్తరా..?

నాకు ఎలాంటి ఆస్తుల్లేవు. నాకు భర్త, పిల్లలు లేరు. గతంలో కూలి పనికి పోయి బతికిన. కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగాలేక ఇంట్లోనే ఉంటున్న. ఉపాధి పనికి పోవడం లేదని ఆత్మీయ భరోసాలో నా పేరు పెట్టలే. ప్రభుత్వం ఈ పథకాన్ని మంజూరు చేయాలె.

- అబ్బ గంగు, ఎర్రాపూర్

గరీబోళ్లకు ఇండ్లు ఇవ్వరా..

నాకు ఎక్కడ కూడా ఏం భూములు జాగలు లేవు. నాకు భర్త లేడు. పిల్లలు లేరు. నేను ఒంటరి మహిళను. నాసోంటి గరీబు మహిళకు ఇందిరమ్మ ఇల్లు ఎందుకు ఇవ్వరు. ఉన్నోల్లకే ఇస్తరా..? దండం పెడతా సార్. ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలె.

- దుంపేట రామక్క, ఎర్రాపూర్

ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల, జనవరి 26: జిల్లా కేంద్రంలోని పావని కంటి దవాఖాన, ఆపీ, రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో నియెజకవర్గ పరిసర ప్రాంతాలకు చెందిన తొమ్మిది మంది నిరుపేదలకు కంటి శస్త్రచికిత్సలు చేశారు. ఈ క్రమంలో వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆదివారం అందజేశారు. ఇక్కడ దవాఖాన సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సీనియర్ సిటిజన్లకు సన్మానం

జగిత్యాల, జనవరి 26: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వృద్ధుల్లో ఆత్మహత్యల నివారణ-పిల్లల బాధ్యత అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. తర్వాత సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్‌రావు, ఉపాధ్యక్షులు పీ హన్మంతరెడ్డి, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు, ప్రతినిధులు ఇంద్రయ్య, రాజ్‌గోపాల్‌చారి, కండ్లే గంగాధర్, వెంకటాద్రి, దుబ్బేశం, ఎండీ ఇక్బాల్, యాకూబ్ హుస్సేన్, మధుసూదన్‌రావు, కుంటాల కిషన్, మారుతిరావు, నారాయణ, రజాక్, కరుణ, విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

వృద్ధులను సన్మానిస్తున్న ఆర్డీవో మధుసూదన్

పెద్ద పులి అడుగుల గుర్తింపు

కొడిమ్యాల, జనవరి 26: కొండాపూర్‌లో ఆవుపై పెద్ద పులి దాడి చేయగా, ఆదివారం సమాచారం మేరకు అటవీశాఖ రేంజర్ మోహినొద్దీన్, డీఆర్వో ముషీర్ ఘటనా స్థలానికి చేరుకుని పులి అడుగులను పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ, పులి అడుగులను పరిశీలించామని తెలిపారు. కొండాపూర్ నుంచి రామకిష్టాపూర్, నల్లగొండ, ఫాజుల్‌నగర్, వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి అటవీ ప్రాంతానికి పులి వెళ్లినట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

సీఐ నిరంజన్‌రెడ్డికి సన్మానం

సీఐ నిరంజన్‌రెడ్డిని సన్మానిస్తున్న జగ్గసాగర్ గ్రామ నాయకులు

మెట్‌పల్లి/ మెట్‌పల్లి రూరల్, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం అందించే ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డిని జగ్గసాగర్‌కు చెందిన పలువురు నాయకులు సన్మానించారు. ఆదివారం మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో సీఐని కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఇక్కడ పిడుగు తిరుపతిరెడ్డి, బొల్లె గంగనర్సయ్య, పుప్పాల గంగాధర్, కోరం నవీన్, బండి ప్రశాంత్ ఉన్నారు. అలాగే స్థానిక ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సన్మానించారు. పూలమాల వేసి.. కేక్ కట్ చేసి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు.

విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

మల్లాపూర్, జనవరి 26: ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాకారులు సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ కోరారు. ఆదివారం మండలంలోని ఓబులాపూర్‌లో కుల సంఘాల సభ్యులతో సమావేశమై, మాట్లాడారు. మాదిగ సామాజికవర్గ సభ్యులు డప్పులతో తరలిరావాలని తెలిపారు. ఇక్కడ నేతలు ఎర్ర రమేష్, మోర్తాడ్ రాజశేఖర్, రమేశ్, అంజి, రవి, భానుప్రకాశ్, రాజం, సాయన్న, తదితరులు ఉన్నారు.

మహిళా సమైక్య భవనం ప్రారంభం

మహిళా సంఘాల సమైక్య భవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి, జనవరి 26: పట్టణంలోని పదో వార్డులో మహిళా సంఘాల సమైక్య భవనాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మేడిపల్లి, జనవరి 26: సింగిల్‌విండో ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం వల్లంపల్లి గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ మెన్నేని రవీందర్‌రావు ఆవిష్కరించారు. ఇక్కడ వైస్ చైర్మన్ గోపిడి మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు గంగారాజం, ప్రకాశ్, సీఈవో తొర్తి గోపి, తదితరులు ఉన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌రావు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189